# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 24 సెప్టెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08




## ప్రజల ఆకాంక్ష మేరకే
# ఎల్కతుర్తి అభివృద్ధికి కృషి

- **రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**


**భీమదేవరపల్లి/ ఎల్కతుర్తి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** పలు జిల్లాలను కలుపుతూ ముఖ ద్వారం గా ఉన్న ఎల్కతుర్తిని ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకే జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సుందరీ కరణ, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ జిల్లాలను కలిపే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రాంతాన్ని జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర ప్రతిపాదిత ప్రాంతాలను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులతో




కలిసి మంత్రి పరిశీలించారు. ప్రతిపాదిత జంక్షన్ నిర్మాణ స్థలంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రాంతం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని మంత్రి, ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ముఖద్వారంగా ఎల్కతుర్తి మండల కేంద్రం ఉందన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధికి చర్యలు చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్ తో పాటు అంబేద్కర్ చౌరస్తా, హనుమకొండ, కరీంనగర్, హుస్నాబాద్, సిద్దిపేట రోడ్లను కలుపుతూ ఉన్న ఈ ప్రాంతంలో ఎవరికి ఇబ్బందులు లేకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా సౌలభ్యాలను, ఈ ప్రాంతంగా ఉండే వెళ్లే ప్రయాణికుల కోసం తన సూచనల మేరకు ఆహ్లాదకరమైన కూడలిగా తీర్చిదిద్దేందుకు కుడా బాధ్యతలు చేపడుతుందన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రాన్ని హనుమకొండ ముఖ ద్వారం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం అందరూ సహకరించాలని కోరారు. అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించామని పేర్కొన్నారు. ఇందుకు అందరు సలహాలను, సూచనలను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించినట్లయితే ఇక్కడ పారిశ్రామికంగా ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరచడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందని, ఉన్నతీకరించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణ ంలో కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు కాంగ్రెస్ న్యాయం చేస్తుంది

- **ధరణి సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది**
- **కొత్తకొండ వీరన్న దర్శించుకున్న ఎమ్మెల్సీ కోదండరాం**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):** ధరణిలో తలెత్తిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరభద్ర స్వామిని సోమవారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కిషన్ రావు వీరభద్ర స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంత ారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగు తుందని చెప్పారు. ధరణి సమస్యలపై 160 గ్రామాల్లో అధ్యయనం చేశామని, ధరణిపై శిక్షణా తరగతులు నిర్వహించి 23 తప్పులను గుర్తించినట్లు తెలిపారు. ధరణిలో ఎక్కువగా ఎంట్రీ లోపాలు జరిగాయని, సాదా బైనామాల కింద కొన్న భూములే ఎక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. పేద ప్రజల భూమి హక్కుల పరిరక్షణకు ధరణిలో మార్గం లేదన్నారు. కొత్త బిల్లులో అందుకు అనుగుణంగా మార్పులకు అవకాశం కల్పిస్తూ పేద ప్రజల భూమి రక్షణకు అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చెరువుల్లో అక్రమ కట్టడాలను కుల్చివేస్తున్న హైడ్రా వ్యవస్థ సరేందేనని, ఆర్ ఓ ఆర్ బిల్లును తయారు చేసే విషయంలో సమగ్రంగా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి పత్రం అందజేశారు. ప్రతినెల ఒకటవ తేదీన అర్చకులు జీతాలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందులో జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య, చెప్యాల ప్రకాష్, కాశిరెడ్డి ఆదిరెడ్డి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి తదితరులు ఉన్నారు.

# మౌలిక వసతులు కల్పిస్తా

- **ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ప్రతి కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్య నగర్ కాలని (సెంట్రల్) అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే మరీ రాజశేఖర్ రెడ్డిని కలిసిన వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిథి బృందం మచ్చ బొల్లారం డివిజన్ లోని సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి బృందం తమ కాలనీలో కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మచ్చ బొల్లారం డివిజన్లోని పాత కాలనీ అయిన సూర్య నగర్ సెంట్రల్ ప్రాంతంలో మురికి గుంతల్లో ఎక్కువ నీళ్లు నిలవడం వల్ల కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారని తక్షణం పరిష్కారంచేపట్టాలని కోరారు. చాలా రోజులుగా మురికి కాలువలు చెడిపోవడం వల్ల కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని మరమ్మత్తు చేయించాలని, పాడైన రోడ్లను మరమ్మతులు చేయించాలని అలాగే కాలనీలో సీసీ కెమెరాలు వీది దీపాలు, డ్రైనేజీ వ్యవస్థఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ప్రతినిధి బృందంతో మాట్లాడిన శాసన సభ్యులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి స్పందించి త్వరలోనే ఈ పనులు పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేని కలిసిన ప్రతినిధి బృందంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. విజయ్ కుమార్, గౌరవ ఆధ్యక్షుడు ఆకుల వీర రాఘవులు, ప్రధాన కార్యదర్శి ఆర్. నరేందర్, కోశాధికారి శ్రీరాములు,సునీల్ కుమార్,సుబేదార్ మేజర్ ఏలీయా అశోక్, ప్రవీణ్ కుమార్ సుబేదర్ అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# సమైక్య స్ఫూర్తిని దెబ్బతీసేందుకే జమిలి ఎన్నికలు

- **పేదలపై హైడ్రా జులుం మంచిది కాదు**
- **సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** భారత సమైక్య స్ఫూర్తిని దెబ్బతీసేందుకే నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల రాగం అందుకున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం కొత్తపల్లిలో సిపిఐ పార్టీ భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం లో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. సువిశాల భారత దేశంలో అనేక కులాలు మతాలు ప్రాంతాల ఉన్నాయని ఒక్కో ప్రాంతానికి ఒక్కో రకమైన వైవిధ్యం ఉందని ఎన్నికలతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు. సర్కారియా కమిషన్ కేంద్రం రాష్ట్రల హక్కులను హరిస్తుందని తెలిపిందని అన్నారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య భారతదేశంలో సాధ్యం కావని, చాడ వెంకటరెడ్డి అన్నారు. హైదరాబాదులో హైడ్రా చెరువులు నాలా భూములపై ఏర్పాటు చేసిన కట్టడాలను కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో కూల్చడం మంచిదే కానీ పేదల విష యంలో అధికారులు జులుం చూపడం మంచిది కాదన్నారు. పేదలకు ప్రత్యామ్నయాలు చూసిన తర్వాతనే వారి స్థలాల నుండి తరలించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను తీసుకువచ్చింది. కెసిఆర్ ప్రభుత్వం గత ప్రభుత్వ ప్రాజెక్టులను పట్టించుకోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు అయిన గత ప్రాజెక్టులపై దృష్టి సారించి ఈ ప్రాంతంలో గల దేవాదుల ప్రాజెక్టును పూర్తిచేస్తే ఈ ప్రాంత రైతులకు శాశ్వత పరిష్కారం చూపినట్టు అవుతుంది అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి పెద్ద మొత్తంలో కూడా నిధులు అవసరం లేదని సుమారు 50 నుండి 100 కోట్లతో ప్రాజెక్టు పూర్తి చేయవచ్చన్నారు దీనితో ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎల్కతుర్తి నుండి రామాయంపేట వరకు ఏర్పాటు చేస్తున్న జాతీయ రహదారి పనులు సంవత్సరాల కాలంగా జరుగుతున్న నాణ్యత ప్రమాణాలు పెద్దగా పట్టించుకోనట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ రోడ్డు సుమారు 1400 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతుండగా నాణ్యతను గాలికి వదిలేసారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అధికారులతో ఎంక్వయిరీ చేసి సరైన విధంగా నిర్మాణ పనులు చేసేందుకు ఈనెల 26న ఎల్కతుర్తి,భీమదేవరపల్లి మండలాల మధ్య గోపాల్పూర్ క్రాస్ రోడ్ వద్ద ధర్నా చేస్తున్నట్టు చాడా వెంకటరెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్ కులగరణ పూర్తి చేసి బిసి రిజర్వేషన్లు ఖరారు చేసిన అనంతరం స్థానిక సంస్థల ఎలక్షన్లకు వెళ్లాలని అన్నారు. రేవంత్ రెడ్డి సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన ఆశలను అమలు చేయాలని అన్నారు. రుణమాఫీ పై ఇప్పటికీ రైతులు సుతమతమవుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర నాయకులు అశోక్ స్టాలిన్, కర్రె లక్ష్మణ్, సంతోష్, జిల్లా నాయకులు కొంగల రామచంద్ర రెడ్డి, మంచాల రమాదేవి, వెంకటరమణ రాజనర్సు రవి మంచాల తిరుపతి, సదానందం ఫాదర్ రమేష్ మార్పు సంజీవరెడ్డి, శ్యామ్ రవితేజ చరణ్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## రాజీవ్ వీకర్ సెక్షన్ బస్తిలో కార్పొరేటర్ పాదయాత్ర



**అల్వాల్, సెప్టెంబర్23 ( నినాదం న్యూస్) :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని అల్వాల్ డివిజన్ రాజీవ్ వీకర్ సెక్షన్ బస్తీలలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి  పాదయాత్ర నిర్వహించారు. రాజీవ్ వీకర్ సెక్షన్ కొత్తచెరువు సమీపంలోని వారిని కలుసుకున్నారు. గత 20 సంవత్సరాలుగా ఉంటున్న వారిని ఆదుకుంటానని ఆమె బస్తి వాసులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరి, హనుమంతు, ఆరిఫ్, రాధ హనుమంతు. పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్

## పోటీలకు గోలేటివాసి ఎంపిక



**నినాదం ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో :** హర్యానా రాష్ట్రంలోని రోతక్ జిల్లాలో 43వ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2024 పోటీలకు డి. ప్రేమ్ దీప్(14 ) గోలేటి సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థి ఉమ్మడి  అదిలాబాద్  జిల్లా జట్టు నుండి ఎంపికైనాడని ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కల నారాయణరెడ్డి తెలిపారు. ఎంపికైన ప్రేమ్ దీపును తెలంగాణ  రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎస్ తిరుపతి,  బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్  ఎం. శ్రీనివాస్  షార్ప్ స్టార్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు వంగ మహేందర్, కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు  పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సంతోష్ , పి ఈ టి భాస్కర్, సీనియర్ క్రీడాకారులు ఆర్ వి రామకృష్ణ, కుందారపు నరేష్, మారిన చందర్ తో పాటు తదితరులు అభినందించారు.

## గిరిజన పాఠశాలకు

## నూతన భవనం నిర్మించాలి

- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం




**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 23(నినాదం న్యూస్) :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం, వావుదాం  గ్రామం లోని గిరిజన పాఠశాల లో సుమారు 50 మంది విద్యార్థులు 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు, గతంలో సొంత భవనం ఉండేది,అది శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూన్నారు.అదే గ్రామంలో ఉన్న రైతు వేదికలో విద్యను ఒక సంవత్సరం పాటు అభ్యసించారు, మళ్లీ రైతు వేదిక సిబ్బంది ఇక్కడ మీ విద్య వ్యవస్థ కొనసాగించడం వలన మాకు ఇబ్బంది కలుగుతుంది అనడంతో గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయం ఆరుబయట విద్యను విద్యార్థిని విద్యార్థులు అభ్యసిస్తున్నారు. వర్షాకాలం కావడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఆరుబయట విద్య బోధన కొనసాగుతుంటే విద్య వ్యవస్థ ఎలా ఉంటుంది, వావుదాం గిరిజన పాఠశాలకు సొంత భవనం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి వారికి భవనం నిర్మాణం చేపట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ,భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది, జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి వెంటనే భవనానికి నిధులు కేటాయించి పూర్తి చేసే విధంగా చర్యలు చేపడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికనంద్, గొడిసెల కార్తీక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చటరే భీం రావ్, పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణతో ఉపాధిని కోల్పోనివ్వం

- ఎల్కతుర్తి మండలంలో మంత్రి పొన్నం పర్యటన





**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** ఎల్కతుర్తి బస్ స్టాప్ లో కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి తో కలిసి మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి బస్ స్టాండ్ పరిసరాలు , జంక్షన్ సుందరీకరణ పలు అభివృద్ధికి సంబంధించిన ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్..జిల్లా కలెక్టర్, కూడా చైర్మన్ , అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజి వాకడే, కూడా అధికారులు , ఆర్డీవో వెంకటేష్ , కుడా అధికారులు , ఎల్కతుర్తి కాంగ్రెస్  నేతలు.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి మండల కేంద్రం హనుమకొండ జిల్లా ముఖ ద్వారం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవ కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి ,జిల్లా కలెక్టర్ కూడా ఎండీ కూడా ఇతర అధికారులను ఇతర మా స్థానిక నాయకత్వాన్ని ఇక్కడికి తీసుకురావడం జరిగింది.. బస్ స్టాండ్ , అంబేద్కర్ చౌరస్తా,హాస్పిటల్ ,కరీంనగర్ , హనుమకొండ ,హుస్నాబాద్ సిద్దిపేట రోడ్లను అన్నిటినీ కలుపుకొని ఒక  ఎవరికి ఉపాధి అవకాశాలు దెబ్బతినకుండా , ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా ఆటో వాళ్ళతో సహా అందరికీ మంచి సౌలభ్యం కలగజేసే విధంగా ప్రయాణికులకు ఈ ప్రాంతం నుండి పోయేవారికి ఆహ్లాదకరమైన సుందరీకరణ చేయడానికి కార్యాచరణ కూడా బాధ్యత తీసుకుంది. స్థానిక శాసన సభ్యులుగా నా విజ్ఞప్తి మేరకు కూడా చైర్మన్ జిల్లా అధికారులు ,జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ రెడ్డి  అందరూ సహకరించి ఎల్కతుర్తి, హనుమకొండ కు ముఖద్వారం లా ఉండే విధంగా  తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. అందరూ సహకరించాలి అన్ని రాజకీయ పార్టీలు ఆహ్వానించాం..అందరి సలహా సూచనలు ఇవ్వాలి.. ఈ ప్రాంత అభివృద్ధి జరగడానికి ఇది ప్రారంభ సూచకం. ప్రభుత్వ స్థలాలను గుర్తిస్తే ఇక్కడ పారిశ్రామికంగా,ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి అవకాశం ఉంటుంది.. ఎల్కతుర్తి ప్రాథమిక హాస్పిటల్ అభివృద్ధి చేయాల్సి ఉంది. మండల కేంద్రానికి అన్ని రకాల ప్రయోజనం జరిగేలా చూస్తున్నాం.

# వాసవి క్లబ్స్ అల్వాల్ ఆధ్వర్యంలో సన్మానం




**అల్వాల్, సెప్టెంబర్ 23( నినాదం న్యూస్) :** సమాజంలో సేవలందిస్తున్న వివిధ రంగాలకు చెందిన.. వారి సేవలను గుర్తించి వారిని తమ వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందని అల్వాల్ వాసవి క్లబ్ అల్వాల్ ప్రెసిడెంట్ మంచికంటి నాగేశ్వర రావు, వాసవి క్లబ్ వనిత అల్వాల్ ప్రెసిడెంట్ మంచికంటి జ్యోత్స్నలు పేర్కొన్నారు. అల్వాల్ పట్టణంలో సోమవారం సాయంత్రం వాసవి క్లబ్ అల్వాల్ వాసవి క్లబ్ వనిత అల్వాల్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సమాజానికి సేవలను అందిస్తునటువంటి వివిధ రంగాలకు చెందిన వారిని శాలువాలతో సత్కరించు మొమెంటోల్ అందజేశారు. ఈ సందర్భంగా మనను కనీ పెంచింది తల్లిదండ్రులైతే జీవితాన్నిచ్చే ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఉపాధ్యాయురాలు ఎస్ శైలజ, కే మాధవి, పి శ్రీనివాస్ లను, అదేవిధంగా సొసైటీలో నాలుగవ స్తంభమైనటువంటి సామాజిక సేవా దృక్పథంతో పని చేస్తున్న జర్నలిస్టులు మధుసూదన్ రెడ్డి (ఆంధ్రప్రభ అల్వాల్), టి రమణ (ఈనాడు), బి చంద్రశేఖర్ (ప్రజాదర్బార్)లతో పాటు ఇంజనీరింగ్ శాఖలో సేవలందించిన రిటైర్డ్ ఇంజనీర్లు కొర్తివాడ కిషన్  (రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ జిహెచ్ఎంసి) కే శంకర్ (రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) లను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అంద చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాసవియన్ ట్రెసరర్ గంగా మల్లేష్, వాసవి యన్ ప్రధాన కార్యదర్శి తడకా మంజుల, పెద్ది కవిత, క్లబ్ సభ్యులు, మంచికంటి కవిత, మంచికంటి పద్మ , బి స్వాతి, గంగా లావణ్య (పాస్ట్ ప్రెసిడెంట్), నాగరాణి, పి శ్రీలత, పి వాసవి, ఎన్ నరేష్, మంచికంటి లలిత, కోటగిరి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో జిల్లా జూనియర్ జట్టుకు రజత పథకం




**ఎల్లంపల్లి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** ఈనెల 21నుండి 23వరకు జరిగిన10వ తెలంగాణ అంతర్ జిల్లాల జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా జూనియర్స్ విభాగంలో జిల్లా బాలుర జట్టు రజత పథకం సాధించిందని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీల్లో రజక పథకం సాధించిన జిల్లా క్రీడాకారులకు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు తోట పోచన్న,కన్వీనర్ బి వేణుగోపాల్, కార్యదర్శులు వెంకటేష్,కిరణ్ కుమార్,కోచ్ ఎం శివ,కె యాదగిరి ప్రత్యేక అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో జిల్లా జట్టు జాతీయస్థాయిలోను రాణించి జిల్లాకు పథకాలు సాధించాలని జిల్లా సాఫ్ట్ బాల్ సీనియర్ క్రీడాకారులు ఆకాంక్షించారు.

## 25న అగ్నివీర్ వాయు పథకంపై అవగాహన

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కటుకం అంజయ్య

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 23(నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అగ్నివీర్ వాయు పథకంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గం?లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కటుకం అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత వాయుసేన అధికారులు పాల్గొని విద్యార్థులకు, యువతకు, భారత వాయుసేనలో చేరాలనుకునే ఔత్సాహిక అభ్యర్థులకు పథకం వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

## నార్కోటిక్ డాగ్‌తో ప్రత్యేక తనిఖీలు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** రామగుండం కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి సబ్ డివిజన్ కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్‌తో సోమవారం ప్రత్యేకత నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సోమగూడెం, చొప్పరపల్లి, కాసిపేట, కోమటిచేను గ్రామాలలో ఎస్ఐ నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు ఉన్నతాధికారుల ఆదేశానుసారం గంజాయి కేసులలో ఉన్న పాత నేరస్తులను, గంజాయి సేవించే వారిని లక్ష్యంగా చేసుకొని నార్కోటిక్ డాగ్ తో వారి ఇండ్లలో పరిసర ప్రాంతాలలో, అదేవిధంగా గంజాయి సేవించడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అటువంటి ప్రదేశాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా గంజాయి కేసులలో ఉన్న పాత నేరస్టుల ప్రస్తుత జీవన విధానం గురించి వివరాలు సేకరించి, వారిపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించి నట్లు తెలిపారు. గంజాయి, నిషేధిత మత్తుపదార్థాల గురించి ప్రజలకు ఏమైనా సమాచారం తెలిసినట్లైతే స్థానిక పోలీసులకు, డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్థానిక ప్రజలకు తెలియజేశారు.

## ఈసీ పేరుతో అనేక ఆంక్షలు పెడుతున్న బ్యాంకు అధికారులు



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 23 నినాదం న్యూస్) :** మండల పరిధిలోని రాయపాడు గ్రామపంచాయతీకి చెందిన ఊకే రవి కుమారి, నాగేష్ అనే రైతుకు డిసిసి బ్యాంకులో రుణం ఇచ్చేందుకు అనేక ఆంక్షలు పెడుతూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని వారు ఆవేదన చెందుతున్నామని పేర్కొన్నారు. సోమవారం బాధితులు మీడియాకు వారి సమస్యలు మొరపెట్టుకున్న వివరాల మేరకు. డిసిసి బ్యాంకులో గత నాలుగు సంవత్సరాలు నుంచి మాకు ఉన్న నాలుగు ఎకరాల పట్టా భూమిపై రుణ సదుపాయం పొందుతున్నామని, దీనిలో భాగంగానే ఈ ఏడాది కూడా డిసిసి బ్యాంకులో వడ్డీ కట్టి రెన్యువల్ చేయించుకొని రుణం తీసుకుందామని పలుమార్లు బ్యాంకు చుట్టూ తిరిగిన బ్యాంక్ అధికారులను కలిసి మా పట్టాదారు పాసుపుస్తకాలు బ్యాంకు మేనేజర్కు సమర్పించడం జరిగిందని వారన్నారు. తర్వాత మేనేజర్ మా పాస్ పుస్తకాన్ని తిరస్కరించి కొత్త రుణం ఇవ్వలేనని చెప్పడం జరిగిందని. మేనేజర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈసీని తెచ్చుకుంటే కొత్త రుణాలు ఇస్తామని ఆంక్షలు విధించారని మీడియా ముఖంగా ఓ ప్రకటనలో తెలిపారు. మేము ఆదివాసి గిరిజన సంతతికి చెందిన వాళ్లం కాబట్టి ఈసీ అంటే ఏమిటో తెలియని స్థితిలో ఉన్నామని అది ఎవరి దగ్గర లభిస్తుందో తెలియదని, కావున మా అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని జిల్లా కలెక్టర్, అధికారులు వెంటనే స్పందించి ఈసీ ద్వారా డిసిసి బ్యాంకు నుంచి రుణం ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళను వేధించిన యువకుడు రిమాండ్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళను వేధింపులకు గురిచేస్తున్న యువకునిపై పోలీసులు కేసు నమోదు చేసారు. సోమవారం వంగర ఎస్సై జి.దివ్య తెలిపిన వివరాల ప్రకారం ఓ మహిళ తనను, ఓ యువకుడు వేధిస్తున్నట్లు వంగర పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. బాధిత మహిళ ఫిర్యాదుతో మండలంలోని రత్నగిరి గ్రామానికి చెందిన చిట్టెంపెల్లి అనిల్ అనే యువకుడిని అరెస్టు చేసారు. మహిళను వేధించిన నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దివ్య తెలిపారు.

# బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలి

- **కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 23(నినాదం న్యూస్ ) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకే కేటాయించాలని అలాగే సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏ ఐ టి యు సీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు (బ్లాక్ డే)సందర్భంగా నాలుగు లేబర్ కోడుల ప్రతులను సింగరేణి ఏరియా గోలేటిలోని సీ. హెచ్. పి.లో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు, కార్మికులు ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను సవరణల పేరుతో నాలుగు లేబర్ కకోడ్ లుగా తయారు చేసి, కార్మిక వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం(బీజేపీ) కట్టు బానిసలుగా తయారు చేస్తున్నారని అన్నారు, నరేంద్ర మోడీ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2019లో వేతనాల కోడ్ ను , 2020లో ఐఆర్ కోడ్, ఓఎస్హెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించింది. అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ-స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టింది. కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసింది. పార్లమెంట్లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాసింది. గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లు రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకించినప్పటికీ బిజెపి కార్మికవర్గానికి ద్రోహం చేయడానికే నిశ్చయించుకున్నది. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయి. కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తున్నారు. ఈ పూర్వరంగంలో కార్మికవర్గ హక్కులకు ఉరి తాళ్ళుగా మారిన ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 23న "బ్లాక్ డే" పాటించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె హక్కు పని గంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే ఈ లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, దేశంలో అవలంభించిన ఆర్థిక విధానాలు, వ్యూహాత్మక అమ్మకాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ వంటి అనేక చర్యలతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు బలహీనపడుతున్నాయి. ప్రభుత్వరంగాన్ని ఆధారం చేసుకొని విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థలు లక్షల కోట్ల రూపాయలు లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశ స్వావలంబనను బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచింది. ప్రభుత్వరంగం లో రోజురోజుకీ ప్రైవేటు కన్నా ఎక్కువైపోయింది దీంట్లో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేక రోడ్డు మీద పడే పరిస్థితి తయారయింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కార్మికులు నారాయణ, అలీ, గురుప్రసాద్, అజయ్, రమేష్, మల్లేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు అధికారుల సమన్వయంతో పరిష్కారం

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన ఈర్ల ప్రభాకర్ తాను గ్రామపంచాయతీలో గతంలో కారోబారుగా పని చేశానని, కుటుంబ కారణాలతో అధికారుల అనుమతితో విధులకు హాజరు కాలేకపోయా నని, తనకు తిరిగి అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన బొద్దుల రాజయ్య తాను దాదాపు 50 సంవత్సరాలుగా కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, వృద్ధాప్య కారణంగా పనిచేయ లేక కుటుంబ పోషణ భారంగా మారిందని, నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బాలకృష్ణ తాను ముటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నానని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండల కేంద్రానికి చెందిన పాముల పద్మ తన తండ్రి నుండి తనకు సబ్బపల్లి శివారులో సంక్రమించిన భూమికి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన బైరి సత్యనారాయణ తనకు కేటాయించిన మీ-సేవ కేంద్రాన్ని వేరే ప్రాంతానికి మార్చేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం గుండ్ల సోమారం గ్రామానికి చెందిన డి. లక్ష్మి తనకు గ్రామ శివారులో గల భూమికి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం పెద్దన్నపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ గౌస్ తనకు గ్రామ శివారులో గల భూమిని ఇతరులు కబ్జా చేసి అక్రమంగా పట్టా మార్పు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై విచారణ చేసి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం చింతపూడి గ్రామానికి చెందిన వెన్నెల తమ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో సహాయక సిబ్బందిని నియమించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం దుబ్బగూడం గ్రామానికి చెందిన దుర్గం తార తనకు దుబ్బగూడెం, పెద్దనపల్లి గ్రామ శివారులలో ఉన్న భూమి ఓపెన్ కాస్ట్ లో పోతుందని, తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం కొల్లూరు గ్రామానికి చెందిన తాడూరి సమ్మగౌడ్ వృద్ధాప్య పింఛన్, జంగం భారతి, తాడూరి ప్రమీల వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం గన్ పూర్ గ్రామానికి చెందిన కొమ్ము రాజయ్య తనకు సంబంధించిన భూమిపై కోర్టులో కేసు కొనసాగుతుందని, ఇట్టి భూమికి ఎలాంటి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయకుండా నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సిద్ధం చేయండి

## తహసీల్దార్ విజయ్ కుమార్



**కొడంగల్ నినాదం :** ఓటరు జాబితా ప్రక్రియను సిద్ధం చేయాలని కొడంగల్ మండల తహసీల్దార్ బి.విజయ్ కుమార్ అన్నారు.సోమవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఎల్ ఓ ల సమావేశంలో మాట్లాడుతూ,ఇప్పటి వరకు జరిగిన ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు,సవరణ లు, ఇంటింటి సర్వే మొదలైన అంశాలపై వారితో చర్చించారు.ఇప్పటికీ 95%జాబితా సిద్ధమైందని, ఇంకా ఎవరైనా నమోదు కావాల్సి ఉంటే, రెండు రోజుల్లో పూర్తి చేయాలని వారికి సూచించారు. పకడ్బందీగా ఓటరు జాబితా తయారు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావియ్యరాదనీ అన్నారు..ప్రతి గ్రామంలో బూత్ లెవల్ లో ఓటరు నమోదు,తొలగింపు, మార్పులు చేర్పులు, సవరణలు జాగ్రత్తగా చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత,రెవెన్యూ సిబ్బంది, బిఎల్ ఓలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ప్రణవ్ సేవలు

- ప్రణవ్ సేవలను ప్రశంసించిన మంత్రి శ్రీధర్ బాబు
- నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై చర్చలు
- ప్రణవ్ నివాసంలో మంత్రి శ్రీధర్ బాబుకు ఘన సన్మానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి ప్రణవ్ నాయకత్వం బలమైందని,ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా ప్రణవ్ పనిచేస్తున్నారని రాష్ట్ర ఐటీ,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా భాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రణవ్ నాయకత్వంలో పార్టీ ప్రజల్లోకి బలంగా వెళ్తుందని,అదే పంథాను కొనసాగించి పార్లమెంట్ ఎన్నికల సమయంలో హుజురాబాద్ నుండి మంచి ఫలితాలు వచ్చాయని,పార్టీ సంస్థాగత నిర్మాణాల్లో ప్రణవ్ సేవలు బాగున్నాయని అన్నారు.ప్రత్యర్థుల నుండి వచ్చే సవాళ్లను ధీటుగా ప్రణవ్ ఎదుర్కుంటున్నాడని,అందరినీ కలుపుకొని పార్టీని,ప్రజా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ప్రణవ్ బలంగా తీసుకువెళు_న్నారని అన్నారు.రుణమాఫీ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని,సాంకేతిక కారణాల వలన రుణమాఫీ కాని రైతులకు కచ్చితంగా రుణమాఫీ చేస్తామని అన్నారు.తొమ్మిదేళ్ల అధికారంలో ఉండి చేయలేని పనిని తొమ్మిది నెలల్లో తాము చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,పార్టీ విప్ అడ్లూరి లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం రాంరెడ్డి వరూధినీ దేవి గారి జ్ఞాపకార్థం లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ శిబిరం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలు వేల రూపాయలు డబ్బులు వెచ్చించి వైద్యం చేసుకోకుండా లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత సేవలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పొలగాని బాలుగౌడ్, గండూరి రమేష్, లయన్స్ క్లబ్ కోశాధికారి చిలుముల శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమ అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 454 మంది లబ్ధిదారులకు రూ 3 కోట్ల 97 లక్షల 96 వేల 308 రూపాయల సీఎం ఆర్ ఎఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి.నిరుపేదల సంక్షేమం అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ పట్టణంలోని ఎల్బీ నగర్ క్రిస్టల్ గార్డెన్ లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాలకు చెందిన 454 మంది లబ్ధిదారులకు రూ 3 కోట్ల 97 లక్షల 96 వేల 308 రూపాయల సీఎం ఆర్ ఎఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యం అభివృద్ధి సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.అక్టోబర్ 2వ తేదీ నుండి డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులను ప్రతి కుటుంబానికి అందించనున్నట్లు మంత్రి తెలిపారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, 104, 108 వాహనాల ద్వారా లక్షల మంది ప్రాణాలను రక్షించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ పై ప్రత్యేక దృష్టి సారించి హైదరాబాద్ ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయుటకు బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారని అన్నారు.2050 వరకు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తున్నామని, ఫార్మా సిటి, ఐటి సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకో టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. వరంగల్ నగరం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడుతున్నామని, వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు.కోటి మంది మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నది.అందులో భాగంగా వరంగల్ నగరంలో కూడా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి తెలిపారు.ఇది ప్రజా ప్రభుత్వమని, స్వేచ్ఛ కు ప్రాధాన్యత ఇస్తూ, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి శక్తి వంఛన లేకుండా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.త్వరలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని మంత్రి అన్నారు.రెండు పడకల గదుల ఇళ్లను కూడా అర్హులకు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాశీల్దారులు నాగేశ్వరరావు, ఇక్బాల్, కార్పొరేటర్లు, కార్పొరేటర్లు మహమ్మద్ ఫురా?న్, గుండు చందన పూర్ణచందర్, చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్, సురేష్ జోషి ముష్కమల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ, సోమిశెట్టి ప్రవీణ్, బాల్నే సురేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత దిశగా కాటారం గ్రామపంచాయతీ

- స్వచ్ఛత హి సేవలో ప్రతి ఒక్కరు సహకరించాలి
- కాటారం పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్




**కాటారం, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్ ) :** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి వ్యాపార కూడలిలో ప్లాస్టిక్ మహమ్మారి వేషాధరణలో గ్రామపంచాయతీ సిబ్బంది అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్ల జరిగే అనార్థలను ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలల్లో స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షకీర్ ఖాన్ అన్నారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరూ కూడా ప్లాస్టిక్ వస్తువులను అమ్మవద్దని, కొనవద్దని సూచించారు. ఎవరైనా వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, ఇతరత్రా వస్తువులు విక్రయించినట్లైతే జరిమానా విధించి చర్యలు చేపట్టడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్ తెలిపారు. గ్రామాలు స్వచ్ఛత దిశలో పయణించాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడకుండా బట్ట సంచులను వాడి పర్యావరణానికి హనీ కలుగకుండా చూసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల గడ్డ చెరువు ఎఫ్టీఎల్‌లో.. నిర్మాణ అనుమతులు అధికారుల తప్పిదం కాదా

- బీజేపీ నేత ఆకుల సతీష్ ప్రజావాణిలో ఫిర్యాదు




**కుత్బుల్లాపూర్ సర్కిల్ నెంబర్ 23 (నినాదం న్యూస్ ) :** జీడిమెట్ల గ్రామం వెన్నెలగడ్డ చెరువు 38 ఎకరాలలో విస్తరించి ఉన్నది. వెన్నెల గడ్డ చెరువు విస్తీర్ణంలో ఎనిమిది ఎకరాల ఎఫ్ టి ఎల్ ప్రాంతం కబ్జా చేసుకుని కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేయడమే కాకుండా, 2023 సంవత్సరంలో జిహెచ్ఎంసి అధికారులు చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్ లో నాలుగు నిర్మాణాలకు ఇన్స్టంట్ అనుమతులు అంటూ ఇరిగేషన్ అధికారుల ఎన్ఓసి లేకుండానే మంజూరు/నిర్మాణం ఎలా సాధ్యం అని బిజెపి నేత ఆకుల సతీష్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వెన్నెల గడ్డ చెరువు ఎఫ్టిఎల్/ బఫర్ జోన్ లో ఎంఎల్ఏ అండదండతో అక్రమ నిర్మాణాలు అనుమతులు జరుగుతున్న ఇరిగేషన్ ఏ ఈ రామారావు (రిటైర్) చర్యలు తీసుకోకుండా సహకరించడం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుల పేర్కొన్నారు. చెరువులో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలు కూల్చివేసి, అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ అనుమతులు ఇచ్చిన మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు/ అక్రమ నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశామని ఆకుల సతీష్ ప్రకటనలో వివరించారు.

## చిన్నారులకు మానసిక ఒత్తిడి లేకుండా
# ఆటపాటలతో విద్యను అందించాలి

• పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్





కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) : ప్రాథమిక స్థాయిలో పాఠశాలకు వచ్చే చిన్నారులకు పాఠశాల అంటే ఆనందంతో పాఠశాలకు వచ్చే విధంగా మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటలతో మాత్రమే విద్యనందించాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం క్రాస్ రోడ్, వెంకటరామ నగర్ లో "నార్త్ సిటీ స్కూల్లో కిడ్జ్ పూర్వ ప్రాథమిక తరగతుల భవనము ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కిడ్జ్ తరగతుల ప్రారంభోత్సవానికి హాజరైన ఈటెల రాజేందర్ కు పాఠశాల యాజమాన్ స్కాట్ విద్యార్థులతో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థుల మేధస్సుపై భారం పడనీయకుండా నూతన విద్యా విధానంతో విద్యపై ఆసక్తి పెంచేలా చిన్నారులను తీర్చిదిద్దాలని సూచించారు. పూర్వ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు పాఠశాలలో తల్లి లాలనను అందిస్తూ వారికి ఇష్టమైన క్రీడలలో రాణించేలా ప్రోత్సహించాలని పాఠశాల యాజమాన్యానికి పార్లమెంట్ సభ్యులు సూచించారు. పాఠశాలకు ప్రారంభ దశలో వచ్చే చిన్నారులందరినీ ఆప్యాయతతో క్రీడలతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రతి పాఠశాల అభ్యున్నతికి ప్రాథమిక స్థాయి విద్యార్థుల ద్వారానే అభివృద్ధి సాధిస్తుందని అందుకు పాఠశాల యాజమాన్యంతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు సహకారం అందించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ కోలా రవీందర్ ముదిరాజ్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, పాఠశాల ప్రిన్సిపల్ కోలా వెంకటేష్, మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి, బిజెపి నేతలు నందనం దివాకర్, గిరి వర్ధన్ రెడ్డి, వాసు, మహేష్, చండీ శ్రీను కంది శ్రీరాములు, దుర్యోధన్, ఇంద్రసేన గుప్తా, తదితర నాయకులు పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల తరగతుల ప్రారంభోత్సవ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతాం


• ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజులరామారం డివిజన్ షిరిడి హిల్స్లో 49.50 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రూపాదేవి, ఏఈ కళ్యాణ్, డీజీఎం రవి, జలమండలి మేనేజర్ రోహిణి, కళ్యాణ్, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, ప్రధాన కార్యదర్శి నవాబ్ బాయ్, సుంకరి చందు, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, బోయిని మహేష్, మసూద్, లక్ష్మణ్, తారా సింగ్, షాకిర్, జునైద్, ఆంజనేయులు, హమీద్, వీరన్న, మహిళా అధ్యక్షురాలు సంధ్య, నాయకురాలు పార్వతి, ఊర్మిళ, దుర్గ, షిర్డీ హిల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య బాబు, సభ్యులు బాలకిషన్, బ్రహ్మ రెడ్డి, వేణుగోపాల్ చారి, పివిఆర్. యశస్వి, కే.మధుసూదన్, శివ, ఎ.రవి తదితరులు పాల్గొన్నారు.

# కావూరి హిల్స్ పార్క్‌లో అక్రమ కట్టడాలను కూల్చిన హైడ్రా

• ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హైడ్రా హెచ్చరించింది



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 23 ( నినాదం న్యూస్ ప్రతినిధి) : మాదాపూర్ డివిజన్ పరిధిలో హైడ్రా దూసుకెళ్తోంది. అక్రమ కట్టడాలను కూల్చివేస్తోంది. మధ్యలో కొద్ది రోజులు గ్యాప్ ఇచ్చిన హైడ్రా ఆదివారం నుంచి మళ్లీ కూల్చివేతలు ప్రారంభించింది. సోమవారం మాదాపూర్ లోని అక్రమ నిర్మాణాలను కుల్చివేసింది. కావురి హిల్స్ పార్క్ స్థలంలో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేయించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు పూర్తి చేశారు. కావూరి హిల్స్ పార్క్ లో ఉన్న స్పోర్ట్స్ అకాడమీపై గత కొంతకాలంగా ఫిర్యాదులు రావడంతో హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు.

**అక్రమ నిర్మాణాలపై పంజా విసురుతున్న హైడ్రా.**

అక్రమ నిర్మాణాలను తొలగించి చోట కావురిహిల్స్ పార్క్ అని బోర్డు కూడా పెట్టారు. కాగా.. కావురి హిల్స్ అసోషియేషన్ నుంచి 25 సంవత్సరాలు తమకు లీజుకు ఇచ్చిందని స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు చెబుతున్నారు. గడువు ముగియకముందే నిర్మాణాలు తొలగించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆదివారం హైడ్రా అమీన్ పూర్ తో పాటు కూకట్ పల్లి లో కూడా అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడ, కిష్టారెడ్డిపేట ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను పడగొట్టింది. ఉదయం 6 గంటల నుంచి రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి 3 ప్రొక్లైనర్ల సహాయంతో భారీ పోలీసు బందోబస్తుల నడుమ కూల్చివేతలు చేపట్టారు. రాత్రి వరకు కూల్చివేతలు సాగాయి. కిష్టారెడ్డిపేటలో 3 అపార్ట్మెంట్లను హైడ్రా కూల్చివేసింది. బాహుబలి జంబో బుల్డోజర్ తో ఐదు అంతస్తుల భవనాన్ని కూల్చి వేసింది. ఎవరు కూడా కబ్జా చేసి భవన నిర్మాణాలు చేపట్టకూడదని హైడ్రా స్పష్టం చేసింది. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది.

## వెనకబడ్డ జాతుల్లో వెలుగులు
# నింపిన సూర్యుడు అంబేద్కర్

• అంబేద్కర్ ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం



కొడంగల్ నినాదం : వెనకబడ్డ జాతుల జీవితాల్లో వెలుగులు నింపిన సూర్యుడు డా"బాబాసాహెబ్ అంబేద్కర్ అని అంబేద్కర్ ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం లోని కుప్పగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దళిత బహుజనుల బ్రతుకుల్లో మార్పులు తీసుకురావడానికి అంబేద్కర్ అన సర్వం కోల్పోయాడన్నారు. కటిక పేదరికాన్ని, అనేక అవమానాలను అధిగమించి ప్రపంచమే తొంగిచూచేలా ఎదిగిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఆయన లేకపోతే నేడు దళితుల బ్రతుకులు అగమ్యగోచరంగా ఉండేవనీ, దళితులు చైతన్యం కాకపోతే మళ్లీ వెనకవేయబడే రోజులు వస్తున్నాయనీ, ప్రతి దళిత బిడ్డ ఉన్నత చదువులు అభ్యసించి, విద్య ఉద్యోగం, ఆర్థికంగా ఎదగాలనీ అప్పుడే ఈసమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం దక్కుతుందన్నారు. చదువుకున్న యువకులు అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకోవాలనీ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.జీవితం మనకోసం మాత్రమే కాకుండా సమాజం కోసం ఉపయోగపడాలన్నారు. అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు మాట్లాడుతూ, మనకోసం ,మనబతుకుల సాగుకోసం అంబేద్కర్ చేసిన త్యాగం వెలకట్టలేనిదనీ,అంబేద్కర్ తోపాటు ఆయన సతీమణి రమాబాయి ఎల్లవేళలా ఆయనకు అండగా నిలిచిందన్నారు.ఏనాడూ తన భర్త సంపాదన గురించి ఆలోచించలేదనీ, తన భర్త స్వేచ్ఛ సమానత్వం అందించేందుకు కృషి చేస్తున్నాడనీ భావించి ఆయన సహకారం అందించిన మేధావి అన్నారు. నేటి మహిళలు రమాబాయి ని ఆదర్శంగా తీసుకుని, సమాజానికి ఉపయోగపడాలని అన్నారు.యావత్ భారత దేశం ఆపున్యదంపతులకు రుణపడి ఉందన్నారు.అనంతరం అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సాయిలు, ఉపాధ్యక్షుడు గా మోహన్ నరేష్, ప్రధాన కార్యదర్శి గా మహిపాల్, సహాయ కార్యదర్శిగా రాఘవేందర్, కోషాధికారిగా భానుచందర్, సలహాదారు లుగా పరశురాములు, ఆశప్ప, అశోక్, లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో డివిఎంసి మెంబర్ దస్తప్ప, రేగడి మైలారం శ్రీనివాస్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## ధర్మసాగర్‌ను పంచాయతీగా ఏర్పాటు చేయండి



చేవెళ్ల,సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) : చేవెళ్ల మండల పరిధి గొల్లపల్లి అనుబంధ గ్రామం ధర్మసాగర్‌ను నూతన పంచయతీగా ఏర్పాటు చేయాలని ధర్మసాగర్ గ్రామస్తులు సోమవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ గ్రామస్తులు మాట్లాడుతూ... ధర్మసాగర్ అను బంధ గ్రామంగా ఉండడంతో అభివృద్ధి జరగడం లేదని, ప్రత్యేక పంచ యతీగా ఏర్పాటైతే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. దీనికి ఎంపీ సానుకూ లంగా స్పందించారని ధర్మసాగర్‌ను నూతన పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో ధర్మసాగర్ గ్రామస్తులు, నాయకులు ఉన్నారు.

## ఓపెన్ డిగ్రీ దరఖాస్తుల గడువు పొడిగింపు

చేవెళ్ల సెప్టెంబర్ 23(నినాదం న్యూస్): డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశ దరఖాస్తు తేదీ పొడగించారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ 2024–25 విద్యా సంవత్సరం బిఏ బికాం బి ఎస్ సి మొదటి సంవత్సరంకు సెప్టెంబర్ 30 వరకు దరఖాస్తుల గడిపించింది. ఇంటర్ పాసైన అభ్యర్థులు ఇంటర్ సమాన అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చేవెళ్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కాంచనాలత ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం 9908640915 నెంబర్ సంప్రదించలన్నారు.

## పట్నం మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పామెనా బీమ్ భరత్



**చేవెళ్ళ సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చేవెళ్ల ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా మంత్రిగా ఆయన ప్రజకు సేవ చేశారన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు జీవించాలన్నారు. రాజకీయ రంగంలో భావితరాలకు ఆయన మార్గదర్శకం అన్నారు. బర్త్డే కార్యక్రమంలో చేవెళ్ల పిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి పామెన మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్ సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి చేవెళ్ళ మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపిటిసి రాములు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లిలోక్ అదాలత్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ 128 కేసులు పరిష్కారం

- **జరిమానాల ద్వారా ప్రభుత్వానికి 3 లక్షల 41 వేలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):** చేవెళ్ల మండల కేంద్రంలోని మున్షిప్ కోర్టులో సోమవారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్ జడ్జి సాంబశివుడు ట్రాఫిక్ సిఐ వెంకటేశం పాల్గొన్నారు. లోక్ అదాలత్ లో ట్రాఫిక్ పోలీసులకు డ్రంక్ అండ్ డ్రైవ్ 128 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల జరిమానాల ద్వారా ప్రభుత్వానికి 3,41000 వేలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి సాంబశివుడు మాట్లాడుతూ... సత్వర కేసుల పరిష్కారం కొరకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ఈనెల 30 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## అర్హులైనవారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 372 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లి పుట్టినింటి వారికి భారం కాకూడదని ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణ లక్ష్మీ / షాది ముబారక్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో అబ్దుల్ రెహమాన్ ఖాన్, ఆర్ఐ విజయ్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

# అంతా పచ్చదనం.. మా ఊరంతా చెత్తదనం..!

- **గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్తా చెదారం**
- **కలెక్టర్ మందలించిన మార్పు రాలేదు**
- **గ్రామ యువకుల స్వచ్ఛంద పరిశుభ్రత కార్యక్రమాలు**





**కొల్చారం, సెప్టెంబర్ 23 ( నినాదం న్యూస్) :** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రటరీ పనిచేయడా...!? అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. గ్రామంలోని వీధులలో మోరీలు, నివాస గృహాల చుట్టూ ఎక్కడికక్కడ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. పిల్లల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మట్టి రోడ్ల వెంబడి ఎక్కడికక్కడ మురికి నీరు పేరుకుపోయి దోమలకు స్థావరాలు అయినాయి. అయినా పంచాయతీ సెక్రెటరీ పట్టించుకోవడం లేదు. ఓవైపు ప్రభుత్వం స్వచ్ఛతనం పచ్చదనం, పరిశుభ్రత వారోత్సవాలు వంటి కార్యక్రమాలు చేపడుతుండగా ఈ కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా కాళ్లకు చక్రాలు కట్టుకుని జిల్లావ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అయినా పంచాయతీ సెక్రటరీ తీరు మారలేదు.

**కలెక్టర్ మందలించినా మార్పు రాలేదు**

ఆగస్టు 31న కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం గ్రామపంచాయతీని సందర్శించిన సందర్భంగా ఓ ఇంటి ముందు పాత నీళ్ల కుండీలో మురుగునీరు పేరుకుపోయి ఉండడం అందులో దోమల లార్వా కనిపించడం గమనించిన కలెక్టర్ కొల్చారం పంచాయతీ సెక్రెటరీ మందలించారు. గ్రామంలో పర్యటిస్తున్నావా లేదా? అని ప్రశ్నించారు. అపరిశుభ్రత దృశ్యాలు మళ్ళీ పునరావృత్తమైతే చర్యలు తప్పవని హెచ్చరించిన పంచాయతీ సెక్రటరీ విడచెవిన పెట్టినట్లు కనిపిస్తున్నది. గ్రామంలోని వీధుల గుండా పంచాయతీ సెక్రెటరీ పర్యటించిన దాఖలాలు ఎక్కడా లేవు. మురికిగుంటలో ఆయిల్ బాల్స్ వేయటం, గడ్డి మందు పిచికారి, దోమల నివారణకు ఫాగింగ్ చేయడం వంటి చర్యలు చేపట్టిన పాపాన పోలేదు.

**చివరికి యువకులే...**

అధికారులు తమ వాడలలోకి తొంగి చూడడం లేదని విసుగెత్తిన యువకులు చివరికి తామే స్వచ్ఛంద పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ నెల 17న ఎండుగుల వాడలో సీసీ రోడ్డు వెంబడి పిచ్చి మొక్కలు పేరుకుపోవడంతో ఎండుగుల భాగేష్ అనే యువకుడు తన సొంత ట్రాక్టర్ తో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి పిచ్చి మొక్కలు తొలగించాడు. తాజాగా సోమవారం మహేష్ అనే యువకుడు మాలవాడలో మురికి కాల్వ వెంబడి పేరుకుపోయిన పిచ్చి మొక్కలు చెత్తాచెదారాన్ని తొలగించాడు. గతంలో కలెక్టర్ పర్యటనలో గ్రామ ప్రజలు పంచాయతీ సెక్రటరీ అందుబాటులో ఉండటం లేదని, గ్రామంలో పర్యటించడం లేదని, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్వయంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో సదరు సెక్రటరీ పై చర్యలు తీసుకునే అధికారి లేడా అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా అని ఎదురుచూస్తున్నారు.

# శిథిలావస్థలో గిరినగర్ పాఠశాల తరగతి గదులు

- **నూతన పాఠశాల భవనం కోసం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు విజ్ఞప్తి**







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ 127డివిజన్ లోని గిరినగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి శిథిలావస్థకు చేరిన పాఠశాల దుస్థితిపై మొరపెట్టుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతిన్నదని, పాఠశాల గదులు శిథిలావస్థకు చేరాయని ఏ క్షణంలో అయిన కూలిపోయే ప్రమాదం ఉన్నదని పాఠశాల ఉపాధ్యాయులు కూన శ్రీశైలం గౌడ్ కు వివరించారు. గత పదేళ్ల నుండి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పాఠశాల పై కప్పు నుండి నీరు కారుతుందని చిన్నపాటి వర్షాలకు కూడా వర్షపు నీరు తరగతి గదుల్లోకి వచ్చి చేరుతున్నాయని అధ్యాపక బృందం ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణమంత నీటితో, గదులంతా బురదతో నిండిపోతుందని అన్నారు. పిల్లలు కింద పడి గాయాల పాలవుతున్నారని వర్షపు నీటిలో ఎక్కువసేపు ఉండటం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతున్నారని కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. భవనం ఎప్పుడు కూలుతుందో తెలియక ప్రాణాలు అరి చేతుల్లో పెట్టుకొని విద్య బోధన చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్ ఈ సమస్యపై ఎంఈఓ తో మాట్లాడి త్వరితగతిన నూతన భవనం నిర్మాణం అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ ప్రకాష్, రిటైర్డ్ హెచ్ఎం అఫ్జల్, పాఠశాల కమిటీ చైర్మన్ శ్యామల, మోతే శ్రీనివాస్, సాయి కుమారి, వసుంధర, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# కొల్చారం ప్రజావాణిలో ఆరు దరఖాస్తులు



**కొల్చారం సెప్టెంబర్ 23( నినాదం న్యూస్) :** మండల కేంద్రమైన కొల్చారం తహసిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆరు దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ గఫర్ మియా ఒక ప్రకటనలో తెలిపారు. రికార్డులను పరిశీలించి దరఖాస్తులను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కాగా అప్పాజీపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ ఓ భూ సమస్య బాధితుని తరపున దరఖాస్తును తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించాలని కోరగా తాసిల్దార్ సానుకూలంగా స్పందించారు.

# కులమతాలకు అతీతంగా అందరిని సమానంగా చూడాలి

- ప్రజలందరికీ సమాన న్యాయం, సామరస్యం చాలా అవసరం
- రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ప్రకారం దేశంలో ఎవరైనా ఇష్టానుసారంగా జీవించి,ఇష్టమైన ఏ వృత్తినైనా చేపట్టవచ్చు కలెక్టర్
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- రాజ్యాంగం పొందుపరిచిన హక్కులను కాల రాస్తే చట్ట వ్యతిరేక పనులకు పూనుకుంటే సహించేది లేదు
- కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకం ఎస్పీ ఉదయ్ కుమార్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 23( నినాదం న్యూస్) :** సోమవారం మనోహరాబాద్ మండలం గౌతాజిగూడ గ్రామంలో కుల బహిష్కరణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రజలందరూ సమానం అనే భావనతో కలిసికట్టుగా ఉండాలని గ్రామంలో ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులకు భంగం కలిగించే వారికి తప్పక శిక్ష పడుతుందని, మనమందరం రాజ్యాంగబద్ధంగా కట్టుబడి ఉండాలని ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి శిక్ష పడితే ఆ కుటుంబం ఎంతో బాధను అనుభవిస్తుందని వీటన్నిటిని గుర్తించుకోవాలన్నారు. గ్రామంలో ఎస్సీ కులముకు చెందిన వృత్తి డప్పు కొట్టలేదని కుల బహిష్కరణ చేసి వస్తువులు ఇవ్వకుండా త్రాగునీరు, రేషన్ కిరాణా, మనసు విప్పి మాట్లాడటం ఇటువంటి విషయాలు జరుగుతున్నాయని ప్రభుత్వపరంగా ఎస్సీ ఎస్టీ చట్టంపై సత్వరం ప్రజలకు అవగాహన కల్పించి సామరస్యంగా అన్ని చక్కబడే ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని పరిస్థితులు చక్కదిద్దే ఏర్పాటులలో అన్ని సమపాలలో అందుతున్నాయని ప్రజల నుండి తెలుసుకున్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పగడ్బందీగా చర్య తీసుకుంటామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకంగా చూపబడుతుందని ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

## కులాంతర వివాహాలు చేసుకున్న నవ దంపతులకు ప్రభుత్వం సాయం అందించాలి

**మాదాపూర్ (నినాదం) ప్రతినిధి ) :** కులాంతర వివాహాలు చేసుకున్న నవ దంపతులకు పది లక్షలు ఆర్థిక సాయం ప్రభుత్వం అందించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ డిమాండ్ చేశారు.శేర్లింగంపల్లి పిజెఆర్ పార్కులో కెవిపిఎస్ విస్తృత సాయి మీటింగ్ జరిగింది ఈ సందర్భంగా కెవిపిఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాష్ కరత్ మాట్లాడుతూ కేవీపీఎస్ ఈ సమాజంలో జరుగుతున్న కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు.కెవిపిఎస్ పోరాట ఫలితంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ,స్మశాన వాటికల జీవో వచ్చిందన్నారు ఈ రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం



చేయాలనీ,కులాంతర వివాహాల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు .రాష్ట్రంలో అనేక రకాల కులం దురహంకార హత్యలు,దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కులాంతర వివాహాలు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం రక్షణ కల్పించాలని దానికి ఒక చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు.అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కమిటీ అధ్యక్షులుగా సత్యం, ప్రధాన కార్యదర్శిగా ఎం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాజు ,సి రాజు సహాయ కార్యదర్శిగా ఎం శ్రీనివాస్,నరేష్ కమిటీ సభ్యులుగా శాంతయ్,య సునీత ,నరసింహ ,నరేష్ ,స్వామి, వెంకటేశులను 14 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు.సంఘం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ యాదయ్య ఉంటారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొంగరి కృష్ణ,సునీత , తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన అక్రిడేషన్ల జారిపై సమీక్ష

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు, అక్రిడిటేషన్ల జారీ, విషయంలో పాటించవలసిన నియమ నిబంధనలు, అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సోమవారం హోటల్ టూరిజం ప్లాజా లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు.రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు,యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ %డ% బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసం మని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుకు అనుసరించాల్సిన అంశాల పై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుపర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉన్నదని సమావేశం అభిప్రాయబడింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని, రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని




మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు.భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్కయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.ఎలాంటి చట్టబద్దత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకు సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జిఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్ , ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ, అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా, ఎం. ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్టు సంఘాల నాయకులు విరహత్ అలీ, మామిడి సోమయ్య, పలు యూట్యూబ్ ఛానల్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు

## పోలీసుల పనితీరు భేష్ : ఎస్పీ నారాయణ రెడ్డి



**కొడంగల్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి సోమవారం దౌల్తాబాద్ లోని పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈసందర్భంగా కార్యాలయంలో ని రికార్డులను పరిశీలించిన ఆయన పోలీసుల పనితీరు భేష్ అన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని,కేసులు పెండింగులో ఉంచరాదనీ అన్నారు.సైబర్ నేరగాళ్లు పెరిగిపోయారనీ, గ్రామాల్లో సైతం పట్టపగలు దొంగతనాలుజరుగుతున్నాయనీ నేరస్తులను పట్టుకోవడంలో చురుకుగా పనిచేయాలని,అన్నారు. ప్రజలకు సైబర్ నేరాలపై,గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం,ఆత్మహత్యలు నివారించడం,100 డయల్,అట్రాసిటీ కేసులు నమోదు వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పరిగి డిఎస్పీ కరుణసాగర్ రెడ్డి,కొడంగల్ సర్కిల్ ఇనిస్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,ఎస్సై రవిగౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ యండమూరి ఎన్క్లేవ్, ద్వారక నగర్ ఫేజ్ -1 కాలనీల నందు 35 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, డివిజన్ జనరల్ సెక్రటరీ నవాబ్ బాయ్, సుంకరి చందు, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, బోయిని మహేష్, మసూద్, లక్ష్మణ్, తారా సింగ్, షాకిర్, జునైద్, ఆంజనేయులు, హమీద్, వీరన్న, మహిళా అధ్యక్షురాలు సంధ్య, నాయకురాలు పార్వతి, ఊర్మిళ, దుర్గ, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చందు, సుమన్ రెడ్డి, శేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### 68వ ఎస్‌జిఎఫ్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచిన

# తొర్మామిడి జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
**సెప్టెంబర్ 23 నినాదం న్యూస్:**
మోమిన్ పెట్ జోనల్ స్థాయిలో 68వ ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలో తొర్మామిడి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అట్లాంటిక్ లో మొదటి రెండవ బహుమతులను తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా జోనల్ నుండి జిల్లాకు కబడ్డీలో శివకుమార్, కోకోలో ఉదయ్ పదవ తరగతి,



వాలీబాల్ లో ప్రశాంత్, లక్కీ కుమార్ షాట్ పుట్ లో పై విద్యార్థులు జిల్లాకు సెలెక్ట్ కావడం కావడంతో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రం రెడ్డి, శిక్షణ అందించిన తాడూరి రమేష్ పిటి నరసింహులు విద్యార్థులను ప్రోత్సహించి పాటల పోటీలో వారికి తోడుగా ఉండి జిల్లాస్థాయిలో ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల, ఏర్పాట్ల పనులను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్







**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్ ):** స్థానిక మెదక్ పట్టణం లోని పిల్లకొట్యల్ లో ప్రభుత్వ వైద్య కళాశాల, ఏర్పాట్ల పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల సూపరిండెంట్ కు తగు సూచనలు చేస్తూ వైద్య కళాశాల మౌలిక సదుపాయాలను . 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కళాశాల సంబంధించిన పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా:రవీందర్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవు

## "ముఖ్యమంత్రి సహాయ నిధి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్)**
గాజులరామారం డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన యు. సోమిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమిరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై స్పందించి "ముఖ్యమంత్రి సహాయ నిధి" పథకము ద్వారా 1,10,000/- రూపాయలను మంజూరు చేయించారు. సోమవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సౌత్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న నార్త్ హీరోయిన్స్.. ఇప్పుడు కరీనా వంతు.!



దీపిక వచ్చేశారు.. దిశా పాట్ని ప్రూవ్ చేసుకున్నారు. ఆల్రెడీ అనన్య పలకరించారు. జాన్వీ ముస్తాబవుతున్నారు... మరి మీ రాక ఎప్పుడు? అని కరీనాని అడిగితే చిరునవ్వును సమాధానంగా విసురుతున్నారు.

ఇంతకీ బెబో సౌత్ ఎంట్రీకి సర్వం సిద్ధమైనట్టేనా? నార్త్ లోనే కాదు, నేను సౌత్‌లో చేసినా, వెయ్యి కోట్లు పక్కా అనే మాటను స్ట్రాంగ్‌గా చెప్పేశారు దీపిక పదుకోన్. కల్కి తో సౌత్ ఎంట్రీ ఇచ్చిన ఆమె, తెలుగువారి హృదయాల్లో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారు.

దీపిక వచ్చేశారు.. దిశా పాట్ని ప్రూవ్ చేసుకున్నారు. ఆల్రెడీ అనన్య పలకరించారు. జాన్వీ ముస్తాబవుతున్నారు... మరి మీ రాక ఎప్పుడు? అని కరీనాని అడిగితే చిరునవ్వును సమాధానంగా విసురుతున్నారు.

ఇంతకీ బెబో సౌత్ ఎంట్రీకి సర్వం సిద్ధమైనట్టేనా? నార్త్ లోనే కాదు, నేను సౌత్‌లో చేసినా, వెయ్యి కోట్లు పక్కా అనే మాటను స్ట్రాంగ్‌గా చెప్పేశారు దీపిక పదుకోన్.

కల్కి తో సౌత్ ఎంట్రీ ఇచ్చిన ఆమె, తెలుగువారి హృదయాల్లో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇదే కల్కి మూవీతో హిట్‌ని మార్క్ చేసుకున్నారు దిశా పాట్ని.



దీపిక, దిశా ప్రూవ్ చేసుకున్న ఇదే ఏడాది తన లక్ టెస్ట్ కి రెడీ అవుతున్నారు జాన్వీ కపూర్. ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయిపోయారు. కచ్చితంగా హిట్ అందుకుంటాననే ధీమా కనిపిస్తోంది శ్రీదేవి తనయలో.

ఆల్రెడీ లైగర్‌తో సౌత్ ఎంట్రీ ఇచ్చిన అనన్య, నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం కాల్ మీ బే సెకండ్ సీజన్‌కి రెడీ అవుతున్నారు



ఈ బ్యూటీ. సౌత్‌లో పర్ఫెక్ట్ ప్రాజెక్ట్ వస్తే, చేయడానికి సిద్ధమే అనే మాట వినిపిస్తోంది..

నార్త్ బ్యూటీలంతా సౌత్ ఎంట్రీ కోసం ట్రై చేస్తుంటే ఇన్నాళ్లూ కామ్‌గా కనిపించారు బెబో కరీనా. మొన్నటికి మొన్న యష్ టాక్సిక్‌తో ఎంట్రీ ఇచ్చేస్తున్నారనే అందరూ అనుకున్నా.. అది జరగలేదు.

అప్పుడు మిస్ అయిన ఛాన్స్ ని ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టుతో భర్తీ చేయడానికి రెడీ అయిపోయారట బెబో.. 2025లో ఆమెకు సంబంధించి ప్రాజెక్ట్ వివరాలు బయటికి వస్తాయన్నది నార్త్ లో వైరల్ అవుతున్న వార్త.